Digital, tmedia.net.in

# టీ-మీడియా

నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
TMEDIA
11వ వార్షికోత్సవం
2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

మంగళవారం 08/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఎస్ఐఆర్ గడువు పొడిగింపు



**టి మీడియా, సెప్టెంబర్ 7,హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువు పొడిగిస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్? విజ్ఞప్తితో గడువు పొడిగించింది. దీంతో క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ కోసం అక్టోబర్ 7 వరకు అవకాశం ఉంటుంది. నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురిస్తారు. ప్రస్తుతం పరిస్థితుల్లో ఓటర్లు, అధికారులకు ఇదో పెద్ద ఉపసమనంగా భావించాలి.
మొదటి నుంచి గందరగోళంగానే తెలంగాణలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్?) మొదటి నుంచి గందరగోళంగా ఉంది. ఎన్యూమరేషన్? సమయంలోనే అనేక ఇబ్బందులు తలెత్తగా, ప్రస్తుతం నోటీసుల ప్రక్రియ కూడా అలానే సాగుతోంది. బీఎల్?వోల అవగాహన లోపం, నిర్లక్ష్యం అనేక చోట్ల కనిపిస్తోంది. దీంతో అభ్యంతరాలు, క్లెయిమ్?ల స్వీకరణ కూడా మందకొడిగా సాగుతోంది.

# ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు



### ⏭ స్పీకర్ చర్యలు తీసుకుంటారు : హైకోర్టు

**టి మీడియా, సెప్టెంబర్ 7,హైదరాబాద్ బ్యూరో :**
ఎమ్మెల్యేల విధులకు ఆటంకం కలిగించవద్దని రాష్ట్ర పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అసెంబ్లీ వద్ద ఇవాళ జరిగిన ఘటనపై నివేదిక (మిగతా 2లో)

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీని డిస్మిస్ చేయాలి

### ⏭ సీఎం రేవంత్ రెడ్డి

**టి మీడియా, సెప్టెంబర్ 7,హైదరాబాద్ బ్యూరో :**
స్వతంత్ర భారతంలో సభాపతికి ఇలాంటి అవమానం గతంలో ఎప్పుడూ జరగలేదని, ఇలాంటి భాష వాడిన సభ్యుడిని డిస్మిస్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్? ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను ఖండించే అంశంపై సభలో చర్చ జరిగింది. తాను అన్ని సభలను చూశానని, కానీ ఇంత అభ్యంతరకర భాషను వాడటం ఎప్పుడూ చూడలేదన్నారు. ఇలాంటి వాటిని క్షమిస్తే చట్టసభలకు గౌరవం, మర్యాద ఉండదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అసభ్యకర భాషను వాడిన సభ్యుడి చేత కేసీఆర్ రాజీనామా చేయించాలని సీఎం డిమాండ్ చేశారు.
అంతా పథకం ప్రకారమే జరిగింది వాయిదా అనంతరం శాసనసభ ప్రారంభమైన తరువాత స్పీకర్?కు అవమానం జరిగిందని, ఆ అంశంపై చర్చ జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ముందుగా 22ఏ పై చర్చ జరపాలని బీజేపీ డిమాండ్ చేసింది. కమలం సభ్యుల తీరును ముఖ్యమంత్రి



తప్పుపట్టారు. బీఆర్ఎస్ నేతల అపవాదును బీజేపీ నేతలు ఎందుకు మోస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. స్పీకర్‌కు అవమానం జరిగిన ఈరోజు తెలంగాణకు చీకటి రోజు అని, ఈరోజు నాలుగు కోట్ల ప్రజలకు అవమానం జరిగిన రోజు అని సీఎం ప్రకటించారు. కేసీఆర్ తన ఎమ్మెల్యేలను నిన్న పిలిపించుకుని స్పీకర్‌పై ఉసిగొల్పారని ఆరోపించారు. ఇది అనాలోచితంగా జరిగిన చర్య కాదని, పథకం ప్రకారం జరిగిందేనని పేర్కొన్నారు.

**చర్చకు మేం సిద్ధం**
స్పీకర్‌ను అవమానించడమంటే వైద్యం చేసే వైద్యుడినే గాయపరిచినట్టు ఉందని సీఎం అన్నారు. సభాపతికి (మిగతా 2లో)

## ఏడు లక్షల మందికి 8 వేల హాస్టల్

### ⏭ గత్యంతరం లేకనే పీజీల్లో బస

**టి మీడియా, సెప్టెంబర్ 7, ఢిల్లీ బ్యూరో :**
ఢిల్లీ యూనివర్సిటీ సమీపంలోని సత్య నికేతన్ లో ఐదంతస్తుల పీజీ భవనం కూలిన ఘటన ఏడుగురు విద్యార్థులను బలిగొన్నది. ఉన్నత చదువుల కోసం ఢిల్లీ వెళ్లిన తమ బిడ్డల జీవితం విషాదంగా ముగియడం పట్ల వారి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. బాగా చదివి పెద్ద ఉద్యోగంలో చేరి తమ కలల్ని సాకారం చేస్తారనుకుంటే.. విగతజీవులైన తమ పిల్లల చూసి గుండెలు బాదుకుంటున్నారు కన్నవాళ్లు. సత్యనికేతన్ ప్రాంతంలో (మిగతా 2లో)

## అసెంబ్లీ ఎదుట ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అరెస్టులు..



### ⏭ రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపు

**టి మీడియా, సెప్టెంబర్ 7,హైదరాబాద్ బ్యూరో ;**
అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై పోలీసులు వ్యవహరించిన తీరుపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో వైఫల్యాలను నిరసిస్తూ నల్ల టీషర్టులతో అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడం, తోపులాటలో కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి సహా పలువురు నేతలకు గాయాలు కావడం, బీఆర్ఎస్ సభ్యులను అరెస్ట్ చేయడం, మహిళా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై మండిపడింది. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పార్టీ పిలుపునిచ్చింది.
బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రాకుండా ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు నిరసనగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎక్కడికక్కడ ఆందోళనలు చేపట్టాలని బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. అసెంబ్లీ గేటు వద్ద జరిగిన ఘటనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించింది.
కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై నిరసనగా బీఆర్ఎస్ నేతలు నల్ల దుస్తులతో అసెంబ్లీకి వచ్చారు. అయితే వారిని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. తోపులాటలో జగదీశ్‌రెడ్డి కిందపడగా ఆయన కాలికి గాయమైంది. దీంతో ఆయన అస్వస్థతకు గురయ్యారు. ఇక కేటీఆర్‌కు చేతికి, నుదిటికి గాయాలయ్యాయి. తోపులాటలో హరీశ్‌రావు కిందపడిన సమయంలో ఆయన చేతిని తొక్కుతూ పోలీసులు అమానుషంగా వ్యహరించారు. అనంతరం నల్ల టీషర్ట్‌తో లోపలికి అనుమతించకపోవడంతో ఆయన టీషర్ట్ విప్పి బనియన్‌తో నిరసన తెలిపారు. దీంతో ఆయన్ను (మిగతా 2లో)




## శాసనసభ దుశ్శాసన పర్వంలా మారింది : కేటీఆర్

### ⏭ మాటలపై విచారం వ్యక్తం చేస్తున్నానన్న తాతా మధు

**టి మీడియా, సెప్టెంబర్ 7,హైదరాబాద్ బ్యూరో :**
స్పీకర్‌పై అవిశ్వాసం పెట్టే అంశంపై ఆలోచిస్తామన్న బీఆర్ఎస్ వర్కింగ్? ప్రెసిడెంట్? కేటీఆర్ సీఎంను విమర్శిస్తే మైక్ ఇవ్వను అనడం ఏంటని ప్రశ్నించారు. పోలీసులు మహిళా సభ్యులపై పోలీసులు దుర్మార్గంగా ప్రవర్తించారని మీడియా సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దామని అసెంబ్లీకి బయలుదేరామని, పోలీసులు ఎంత దుర్మార్గంగా ప్రవర్తించారో రాష్ట్రం మొత్తం చూసిందని అన్నారు.
మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి జుట్టు పట్టుకొని, గొంతు పిసికే ప్రయత్నం చేశారని విమర్శించారు. సబితా ఇంద్రారెడ్డిపై దాడికి బాధ్యుడు రేవంత్‌రెడ్డే అని, కోవా లక్ష్మి లేకుంటే



సునీతా లక్ష్మారెడ్డి ఇనుప కంచెలపై పడేవారని వెల్లడించారు. శాసనసభ దుశ్శాసన పర్వంలా మారిందని, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్, డైవర్షన్ మాత్రమే రేవంత్‌రెడ్డికి తెలుసనని, మాహిళలపై దాడిని కప్పిపుచ్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేశారని పేర్కొన్నారు.
రాహుల్‌కు ఒక న్యాయం, బీఆర్ఎస్‌కు ఒక న్యాయమా?
లోక్‌సభకు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ టీషర్ట్‌లు, స్టిక్కర్లు వేసుకొని వెళ్తారని గుర్తు చేశారు. తాము మాత్రం టీషర్ట్‌లు వేసుకొని అసెంబ్లీకి వెళ్లకూడదా?, రాహుల్‌కు ఒక న్యాయం, బీఆర్ఎస్‌కు ఒక న్యాయం ఉంటుందా? అని నిలదీశారు. తమని ఆపాలని స్పీకర్ చెప్పారంటూ పోలీసులు చెబుతున్నారని, సీఎంను విమర్శస్తే మైక్ ఇవ్వనని గతంలో స్పీకర్ అన్నారని, స్పీకర్ వివక్ష చూపడం తగదని హితువు పలికారు. ప్రజాసమస్యలు ప్రస్తావించేందుకే మమ్మల్ని ఎన్నుకున్నారని, ప్రజాసమస్యలు ప్రస్తావించకుండా సీఎంను పొగడాలా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.
మీ ఇష్టమట్నచ్చినట్లు మైక్ ఇస్తానంటే కుదరదు స్పీకర్, మీరు (మిగతా 2లో)

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీని డిస్మిస్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన అవమానం సభకు జరిగిన అవమానంగానే భావించాలని, స్పీకర్‌కు జరిగిన అవమానంపై చర్చకు బీజేపీ సభ్యులు సహకరించాలని కోరారు. స్పీకర్‌కు జరిగిన అవమానంపై చర్చ తర్వాత ఏ అంశంపైనైనా చర్చిద్దామని తెలిపారు.

**అసభ్యకర భాషను వాడిన సభ్యుడిని బర్తరఫ్ చేయాలి**

సీఎం వ్యాఖ్యలపై బీజేపీ సభ్యులు స్పందించారు. స్పీకర్‌పై తాతా మధు వాడిన భాషను తమ పార్టీ ఖండిస్తోందని బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. స్పీకర్‌పై అసభ్యకర భాషను వాడిన సభ్యుడిని బర్తరఫ్ చేయాలన్నారు. తాతా మధు వ్యాఖ్యలకు బాధ్యతగా కేసీఆర్ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**కేసీఆర్ క్షమాపణ చెప్పాలి**

బీఆర్ఎస్ సభ్యుల తీరు సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు మంత్రి సీతక్క. స్పీకర్‌పై అత్యంత హేయమైన భాష వినియోగించారని, ఆ సభ్యులపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. తాతా మధు వ్యాఖ్యలకు బాధ్యత వహించి కేసీఆర్ క్షమాపణ చెప్పాలన్నారు.

# ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలని హోంశాఖకు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం నోటీసులు జారీచేసింది.అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యేలను అడ్డుకోవడంపై బీఆర్?ఎస్? పార్టీ హైకోర్టు ఆశ్రయించింది. ఈ పిటిషన్?ను విచారించిన కోర్టు, శాసన సభ్యుల విధులకు పోలీసులు ఆటంకం కలిగించవద్దని, అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని స్పష్టం చేసింది. నిబంధనలు ఉల్లంఘిస్తే స్పీకర్ చర్యలు తీసుకుంటారని కోర్టు వ్యాఖ్యానించింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదావేసింది.

తొలిరోజు ఉద్రిక్త వాతావరణం

తెలంగాణ శాసనసభ వర్షాకాల ప్రారంభం రోజునే తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కాంగ్రెస్? ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయిందని ఆరోపిస్తూ ప్రతిపక్ష బీఆర్?ఎస్? పార్టీ సభ్యులు నల్ల టీషర్ట్?లతో అసెంబ్లీ ప్రధాన ద్వారం వద్దకు చేరుకున్నారు. దీంతోపాటు హామీలు అమలు సహా ఇతర సమస్యలపై బీజేపీ, ఆమ్? ఆద్మీ పార్టీలు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చాయి. దీంతో అసెంబ్లీ ప్రధాన ద్వారం వద్ద ఉద్రిక్త వాతావరణ నెలకొంది.అసెంబ్లీ గేటు వద్దకు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న నినాదాలు రాసి ఉన్న టీషర్ట్?లు, ప్లకార్డులను పట్టుకొని బీఆర్?ఎస్? సభ్యులు రావడంతో పోలీసులు వారిని నిలువరించారు. దీనిపై హరీశ్?రావు సహా ఇతర భారత రాష్ట్ర సమితి శాసనసభ్యులు పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం టీషర్ట్?లు విప్పేసి, బనియన్లతో నిరసన తెలిపారు. ఈ క్రమంలో పోలీసులు, బీఆర్?ఎస్? ప్రజాప్రతినిధుల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. మాజీమంత్రి జగదీష్?రెడ్డి స్పృహ కోల్పోగా, కేటీఆర్?, హరీశ్ సహా మరికొంత మందికి గాయాలయ్యాయి.

# అసెంబ్లీ ఎదుట ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అరెస్టులు..

(మొదటి పేజీ తరువాయి)

అరెస్ట్ చేశారు. అలాగే నల్ల టీషర్టులతో వచ్చిన వేముల ప్రశాంత్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్ సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్టు చేసి తెలంగాణ భవన్‌కు తరలించారు.

మరోవైపు మహిళా ఎమ్మెల్యేలపైనా పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించారు. అసెంబ్లీకి వెళ్తున్న సమయంలో పోలీసులు ఆమె చీరను లాగారు. దీంతో ఆమె కన్నీళ్లు పెట్టుకుంటూ.. కాంగ్రెస్ పాలనపై మండిపడ్డారు. ఇక మహిళా ఎమ్మెల్యేలను సైతం అరెస్టు చేసే సమయంలో దురుసుగా ప్రవర్తించారు. సబితా ఇంద్రారెడ్డిని జుట్టు పట్టుకుని మరీ లాక్కెళ్లి వాహనం ఎక్కించారు.

# ఏడు లక్షల మందికి 8 వేల హాస్టల్

(మొదటి పేజీ తరువాయి)



ఎప్పుడైనా కూలిపోయే స్థితిలో భవనాలు చాలానే ఉన్నాయి. మరి.. ప్రమాదమని తెలిసినా సరే ఏళ్లకు పైబడిన 'హాస్టల్ దేజ్' లాంటి భవంతుల్లోనే విద్యార్థులు బస చేయడానికి కారణాలున్నాయి.

ఢిల్లీ యూనివర్సిటీ సమీపంలోని సత్యనికేతన్‌లో 50 ఏళ్ల భవంతి ఏడుగురు విద్యార్థుల ఆశల్ని చిదిమేసింది. యూనివర్సిటీలో చదివి.. మంచి ఉద్యోగంతో కుటుంబానికి అండగా నిలవాలనుకున్న వారిని పొట్టనబెట్టుకుంది. ఈ ఘోర ప్రమాదానికి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం ఓ కారణమైతే.. యూనివర్సిటీలో సరిపోను గదులు లేకపోవడం మరో కారణం.ఎన్డీటీవీ ప్రత్యేక కథనం ప్రకారం.. విశ్వవిద్యాలయం పరిధిలో దాదాపు 7 లక్షల మంది విద్యార్థులు ఉండగా.. హాస్టళ్లలో 8 వేల గదులు మాత్రమే ఉన్నాయి. దాంతో.. గత్యంతరం లేక సమీపంలోని సత్య నికేతన్‌లోని పీజీ హాస్టళ్లలో ఉంటున్నారు విద్యార్థులు. ఇరుకుగా ఉండే ఆ హాస్టళ్లలో ఉంటూ చదువు కొనసాగిస్తున్నారు.

యూనివర్సిటీ రికార్డుల ప్రకారం.. 2024–25 విద్యాసంవత్సరంలో దాదాపు 2.5 లక్షల మంది కోర్సుల్లో చేరారు. అయితే.. వీరందరికీ హాస్టల్ రూమ్ దొరకదు. 31 మందిలో ఒక్కరికే యూనివర్సిటీ హాస్టల్ గది కేటాయిస్తున్నారు. అంటే.. సీటు సాధించిన వారిలో కనీసం 10 శాతం మందికి కూడా హాస్టల్ వసతి దూరమవుతోంది. ఈ పరిస్థితుల్లో.. క్యాంపస్ సమీపంలోని పీజీ హాస్టళ్లలో బస చేస్తున్నారు విద్యార్థులు. దాంతో.. అద్దెకు ఆశపడి పురాతన భవంతులనే యజమానులు కొనసాగిస్తున్నారు.

'హాస్టల్ దేజ్' భవనం బేస్‌మెంట్ నిర్మాణ పనులతో ఒక్కసారిగా కుప్పకూలడం, ఏడుగురి మృతితో అధికారులు మేల్కొన్నారు. ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం విచారణ సందర్భంగా సత్య నికేతన్ ప్రాంతంలోని పీజీ హాస్టళ్లపై ఆడిట్ నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. ఢిల్లీ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కూడా డీయూ పరిధిలోని క్యాంపస్‌లోని హాస్టళ్లలో వసతులు, విద్యార్థులకు గదుల కేటాయింపుపై దృష్టి సారించాలని ప్రిన్సిపల్‌కు సూచించారు.

# బిజెపి నాయకుడి హౌస్ అరెస్టు

**టి మీడియా ,సెప్టెంబర్ 7 ,కూసుమంచి:**



విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదల కొరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరుగు చలో అసెంబ్లీ కార్యక్రమం కి వెళ్లకుండ తమను పోలీసులు ముందుగానే హౌస్ అరెస్టు చేయడం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్య అని జిల్లా బిజెపి పార్టీ నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి ఆగ్రహం చెందారు. చలో అసెంబ్లీ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లనున్నట్లు సమాచారం తెలియడంతో, మండల కేంద్రం కూసుమంచి కి చెందిన జిల్లా బిజెపి పార్టీ నాయకులు గుండా ఉపేందర్ రెడ్డిని సోమవారం కూసుమంచి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. , నిధులు విడుదల అయేంతవరకు విద్యార్థులు పక్షాన అగ్ర భాగాన నిలబడి పోరాటం చేస్తామని గుండా ఉపేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# శాసనసభ దుశ్శాసన పర్వంలా మారింది : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంపై ప్రశ్నిస్తామని హెచ్చరించారు. తాము నిలదీస్తామని తెలిసే మమ్మల్ని అసెంబ్లీకి రాకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. మా ఆడబిడ్డలకు క్షమాపణలు చెప్పేదాకా వదలిపెట్టమని, హోంమంత్రిగా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని వదిలిపెట్టమని, జరిగిన దాడి గురించి జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు.

విచారం వ్యక్తం చేస్తున్నా

స్పీకర్‌ను తాను ఏమీ అనలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. స్పీకర్ అంటే నాకు గౌరవం ఉందన్నారు. తాను అనని మాటలను నాకు ఆపాదించడం సరికాదన్నారు. తాను స్పీకర్‌ను అన్నట్లు భావిస్తే తన మాటలు ఉపసంహరించుకుంటున్నానని, తన మాటలపై విచారం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. తనపై దాడి చేసి, గొంతు నొక్కే ప్రయత్నం చేశారని ఆరోపించారు. తనపై దాడి చేసిన వారిని మాత్రమే ఆవేశంతో అన్నానని ఒప్పుకున్నారు. తమ సభ్యులపై దాడి చేసినందుకు హోంమంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని, తమ సభ్యులపై దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సమస్యలపై ప్రజావాణి లో వినతి పత్రం



**టీ మీడియా,07 సెప్టెంబర్ పెబ్బేరు:**

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో బీ అర్ ఎస్ పార్టీ అదిష్టానం పిలుపు మేరకు సోమవారం ఎం పి డి వో ఆఫీసులో నిర్వహించిన ప్రజావాణీ లో బీ అర్ ఎస్ పార్టీ పట్టణ మండల నాయకులు పెబ్బేరు పట్టణంలోని పలు సమస్యలపై అధికారులకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ వైస్ చైర్మన్ మాజీ ఎం పి పి తాజా మాజీ సర్పంచ్ లు మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు బీ అర్ ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంతవసూళ్లపై విచారణ జరపాలి

**టీ మీడియా, సెప్టెంబర్ 07 పెబ్బేరు:**



వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణం సంత తై బజారు గొర్రెల బర్రెల సంతలో రుసుముల పేరుతో జరుగుతున్న వసూళ్ళల్లో లెక్కలు చెప్పాలని పాలమూరు ప్రజా సమాచార సమితి అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ డిమాండు చేశారు సోమవారం ప్రజావాణి లో ఎం పి డి వో కు ఫిర్యాదు చేశారు గత నెల 22 వ తేదీ నాటి రశీదు నెశీ 30341 14843 తమ వద్ద వున్నాయని ఇవి మున్సిపాలిటీ పేరుతో జారీ అయ్యాయని అన్నారు వీటికి అధికారిక అనుమతి టెండర్ బ్యాంక్ జమ వివరాలు చూఇన్చాలని కోరారు.

# హామీల అమలుకుప్రజావాణిలో వినతి



**టీ మీడియా ,సెప్టెంబర్ 7 ,కూసుమంచి :**

ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో మండల సర్పంచుల సంఘం సోమవారం కూసుమంచి ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. తక్షణమే హామీలను అమలు చేసి యావత్తు ప్రజానీకం సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని వినతి పత్రంలో వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కూసుమంచి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు బానోతు బిక్షం నాయక్ మాట్లాడుతూ హామీల అమలుకు 100 రోజులు సంగతి దేవుడేరుగు, 1000 రోజులు పూర్తయిన ఇంకా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రజలని మోసగించి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలను పరిష్కరించి మాట నిలబెట్టుకోవాలని బిక్షం నాయక్ హితువు పలికారు. వినతిపత్రం అందజేసిన వారిలో సర్పంచులు దాట్ల సతీష్ ( సలీం ), కొలిశెట్టి శ్రీను, వసంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చెయ్యాలి

**⏭ పిన్నింటి రఘునాథ్ రెడ్డి**

**టీ మీడియా, సెప్టెంబర్ 07, రామకృష్ణాపూర్:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పై బాల్క సుమన్ వ్యాఖ్యలను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉండి చెన్నూరుకు ఏం చేశారో చెప్పాలని, అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు.వివేక్ కుటుంబాన్ని విమర్శించే హక్కు సుమన్ కు లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో వందల కోట్లతో చెన్నూరు అభివృద్ధి చెందుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవేపై బిఆర్ఎస్ రాస్తారోకో



**⏭ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు**

**టి మీడియా, సెప్టెంబర్ 7,దమ్మపేట:**
అసెంబ్లీ లోపలికి పోనీయకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేను అక్రమంగా అరెస్ట్ చేయడంపై నిరసనగా దమ్మపేట మండలంలోని మందలపల్లి నేషనల్ హైవేపై రాస్తారోకో చేసిన బిఆర్ఎస్ నాయకులు.అసెంబ్లీకి పోనీయకుండా ఎమ్మెల్యేను అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హైవే దిగ్బంధం.నల్ల దుస్తులతో నిరసన తెలుపుతున్న సమయంలో పోలీసుల తోపులాటలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కేటీఆర్ ,హరీష్ రావు, సబితా ఇంద్ర రెడ్డి, జగదీష్ రెడ్డి స్వల్పంగా గాయపడటంతో ఉద్వేగానికి గురైన దమ్మపేట బీఆర్ఎస్ శ్రేణులు.కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ తీరుకు, పోలీసుల వ్యవహారం పట్ల వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మండిపడ్డ కార్యకర్తలు,రాస్తారోకో చేస్తున్న నాయకులను, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి దమ్మపేట పోలీస్ స్టేషన్ కి తరిలించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్,మండల మాజీ ఉప అధ్యక్షులు గాజుబోయిన యేసు బాబు, సర్పంచ్ కొమరం సుశీల,ఉప సర్పంచ్ రామకృష్ణ,సీనియర్ నాయకులు రావుల శ్రీనివాసరావు,అబ్దుల్ జిన్న,వెలుగోటి మహేష్,రెడ్డిమాళ్ళ నాగయ్య, యలమంచి చంద్రశేఖర్, కృష్ణ,శ్రీరాముల చక్రదరావు,నియోజకవర్గ మాజీ యూత్ కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు,మాజీ కో ఆప్షన్ ఎంపీటీసీ బుడే,వార్డు సభ్యులు గొల్ల భవానికృష్ణ,రూప రాంబాబు,ఊయ్యాల లక్ష్మీనారాయణ,నాగరాజు,కాసిని శ్రీను,ాజ సెల్ నాయకులు మద్దెల పుల్లారావు, కొలికపోగు ధర్మ, బండి ప్రసాద్,తోగర్త సురేష్,తోగర్త వెంకటేశ్వరావు,తోలేం మల్లేశ్వరావు, పాశ్యం ప్రసాద్,బిసి నాయకులు తాళ్ల వెంకటేశ్వరావు,పాకనాటి శ్రీను,సున్నం నరేందర్, దండబత్తుల కాంతారావు,బండి ప్రసాద్,రామకృష్ణ పాల్గొన్నారు.

# సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**⏭ డీఎంహెచ్ఓ డా. తుకారామ్ రాథోడ్**

**టి మీడియా, సెప్టెంబర్ 7, భద్రాద్రి కొత్తగూడెం:**
పోషకాహార వారోత్సవం సందర్భంగా ప్రజలకు సమతుల ఆహారం, పోషకాహారం మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. తుకారామ్ రాథోడ్ వైద్య సిబ్బందికి సూచించారు.
ఈ సందర్భంగా సోమవారం రామవరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను డీఎంహెచ్ఓ డా. తుకారామ్ రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడి, ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు.ప్రస్తుతం నిర్వహిస్తున్న పోషకాహార వారోత్సవం సందర్భంగా ప్రతి కుటుంబానికి సమతుల ఆహారం ప్రాముఖ్యతను తెలియజేయాలని సూచించారు. రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పాలు మరియు ఇతర పోషక పదార్థాలను తగిన మోతాదులో తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలు మరియు వృద్ధులు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

నేత్రదానంపై విస్తృత అవగాహన

అనంతరం నేత్రదాన అవగాహన పక్షోత్సవం (ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు)లిలిలో భాగంగా నిర్వహించిన రేడియో టాక్ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా. తుకారం రాథోడ్ పాల్గొని ప్రజలకు నేత్రదానంపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ, మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా కార్నియా సమస్యల కారణంగా చూపును కోల్పోయిన ఇద్దరు వ్యక్తులకు చూపును అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. నేత్రదానం ఒక గొప్ప సామాజిక సేవ అని, ఒక వ్యక్తి మరణించిన తర్వాత కూడా తన కళ్ల ద్వారా మరొకరి జీవితంలో వెలుగును నింపవచ్చుని వివరించారు.
నేత్రదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, వాస్తవాలను తెలియజేయాలని సూచించారు. కుటుంబ సభ్యులు తమ బంధువుల నేత్రదానానికి ముందుగానే సమ్మతి మరియు అవగాహన కలిగి ఉండటం ముఖ్యమన్నారు. నేత్రదానం గురించి మరింత సమాచారం కోసం సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, నేత్ర వైద్య నిపుణులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో వైద్య అధికారులు, వైద్య సిబ్బంది మరియు సంబంధిత ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడికి సన్మానం



**టీ మీడియా,సెప్టెంబర్07,సింగరేణి(కారేపల్లి):**
రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా అవార్డు అందుకున్న కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకుడు తమ్మిశెట్టి శ్రీనివాసరావును సోమవారం కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యారంగంలో ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం శ్రీనివాసరావును రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపిక చేసి అవార్డుతో సత్కరించింది.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.శ్రీనివాసరావు ఇంటర్మీడియట్ చరిత్ర పాఠ్యపుస్తక అభివృద్ధి కమిటీ సభ్యుడిగా సేవలందించడంతో పాటు,చరిత్ర బోధనలో మెలకువలపై రాష్ట్రస్థాయిలో అధ్యాపకులకు శిక్షణ ఇచ్చే శిక్షకుడిగా పనిచేస్తున్నారు.బోధనలో వినూత్న పద్ధతులను అనుసరిస్తూ అధికారులు,విద్యార్థులు,తోటి అధ్యాపకుల మన్ననలు పొందుతున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడి అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని,విద్యార్థుల అభ్యున్నతికి ఇకపై మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.
ఈకార్యక్రమంలోఅధ్యాపకులుదుర్గాప్రసాద్,రాజ్యలక్ష్మి,సాజిదా,లక్ష్మీనారాయణ,రాంబాబు,ఖాసీం,వనిత,యాకుబ్ పాషా,యాకయ్య తదితరులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులోయూట్యూబర్ నందన

**⏭ఆమెపై లుక్ ఔట్ నోటీసులు**

**టి మీడియా, సెప్టెంబర్ 7,హైదరాబాద్ బ్యూరో :**
ప్రముఖ యూట్యూబర్ నందనను అదుపులోకి తీసుకున్న ఆర్జీఐఏ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆమెపై లుక్ ఔట్ నోటీసులు ఉండటంతో శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో ఆమెను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. అనంతరం నందనను ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పజెప్పనున్నారు అధికారులు. లండన్‌లో ఉద్యోగాల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలో నందన దంపతులపై గతంలో లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు పోలీసులు.



# సమస్యలపై ప్రజావాణిలో డీవైఎఫ్ఐ వినతి




**⏭డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ల జారీని పునరుద్ధరించాలి**

**టీ మీడియా,సెప్టెంబర్07,సింగరేణి(కారేపల్లి):**
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు.నిలిపివేసిన డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ల జారీని వెంటనే పునరుద్ధరించాలని,కారేపల్లి మండల కేంద్రంలో బస్ షెల్టర్లు నిర్మించాలని కోరారు.ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు,సింగరేణి మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్ కుమార్ మాట్లాడుతూ ఆధార్ కార్డులో మార్పులు,చేర్పులతో పాటు విద్యార్థులు,ప్రజలకు వివిధ అవసరాలకు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లు కీలకమన్నారు.వాటి జారీ నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రస్తుతం డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ కోసం సివిల్ కోర్టును ఆశ్రయించాల్సి వస్తోందని,సామాన్య ప్రజలకు ఇది ఇబ్బందికరమైన ప్రక్రియగా మారిందన్నారు.ఆగస్టు 6 నుంచి నిలిపివేసిన సర్టిఫికెట్ల జారీని వెంటనే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు.కారేపల్లి మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం నిత్యం పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తుంటారని,బస్టాండ్ సెంటర్‌తో పాటు సినిమా హాల్ సెంటర్ వద్ద ప్రయాణికులు వేచి ఉండేందుకు కనీసం బస్ షెల్టర్లు కూడా లేవన్నారు.ఎండ,వానలో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వెంటనే బస్ షెల్టర్ల నిర్మాణం చేపట్టాలని వినతిపత్రంలో కోరారు.ప్రభుత్వం ఈ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతామని వినయ్ కుమార్ హెచ్చరించారు.కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు దిలీప్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి ముందడుగు



**⏭ స్థలాల ను పరిశీలించిన సాంకేతిక బృందం**

**టీ మీడియా,సెప్టెంబర్7,భద్రాద్రి కొత్తగూడెం:**
జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి కీలకమైన ముందడుగు పడింది. విమానాశ్రయ ఏర్పాటుకు గుర్తించిన ప్రతిపాదిత స్థలాల సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా మల్టీ డిసిప్లినరీ సాంకేతిక బృందం రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం జిల్లాకు చేరుకుని మొదటి రోజు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది.ఏఏఐ సభ్యులు భరత్ రెడ్డి, ఎండీ ఏవియేషన్ నేతృత్వంలోని సాంకేతిక బృందం ప్రతిపాదిత విమానాశ్రయ స్థలాలను పరిశీలిస్తూ భూమి లభ్యత, స్థల విస్తీర్ణం, భౌగోళిక పరిస్థితులు, రన్‌వే ఏర్పాటుకు అనుకూలత, విమానాల రాకపోకలకు అవసరమైన అప్రోచ్ ఫన్నెల్, నైట్ ల్యాండింగ్, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను అధ్యయనం చేసింది.జిల్లాలో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ స్థలాలుగా సుజాతానగర్ మండలంలోని సీతంపేట, సుజాతానగర్, దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం, ములకలపల్లి మండలంలోని చాపరాలపల్లి, దమ్మపేట మండలంలోని పాల్వంచ/దమ్మపేట, చుంచుపల్లి మండలంలోని పెనగడప ప్రాంతాలను గుర్తించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా షెడ్యూల్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో స్థల పరిశీలన, సర్వే మరియు సాంకేతిక అంశాల పరిశీలన కొనసాగుతోంది.ఈ సందర్భంగా సింగరేణి గెస్ట్‌హౌస్‌లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో ఏఏఐ సాంకేతిక బృందం సమావేశమై ప్రతిపాదిత విమానాశ్రయ ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించింది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయడం, ూ=–72 తరహా విమానాలతో పాటు పెద్ద ఎయిర్‌బస్ ూ320/ూ321 విమానాల రాకపోకలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చ జరిగింది.పెద్ద విమానాల రాకపోకలకు అనుగుణంగా సుమారు 2,500 నుంచి 2,700 మీటర్ల రన్‌వే అవసరమయ్యే అవకాశాలను సాంకేతిక బృందం పరిశీలించింది. రన్‌వే ఏర్పాటుకు అవసరమైన భూమి, భవిష్యత్ విస్తరణకు అవకాశాలు, నైట్ ల్యాండింగ్‌కు అవసరమైన సదుపాయాలు, భద్రతా పరికరాలు తదితర అంశాలపై కూడా అధ్యయనం చేస్తున్నారు.ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూలి జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూలి జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి ఏఏఐ సాంకేతిక బృందం నిర్వహిస్తున్న పరిశీలనకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. మొదటి రోజు ప్రతిపాదిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించగా, రెండో రోజు కూడా షెడ్యూల్ ప్రకారం మిగిలిన ప్రాంతాలు, సాంకేతిక అంశాలను బృందం పరిశీలించనుంది. మొత్తం పరిశీలన అనంతరం టెక్నికల్ ఫీజిబిలిటీ స్టడీ నిర్వహించి, విమానాశ్రయ ఏర్పాటుకు సంబంధించిన సాంకేతిక సాధ్యాసాధ్యాలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నారు.ఈ పర్యటనలో సంబంధిత రెవెన్యూ, సర్వే, ఇంజినీరింగ్, ఇతర శాఖల అధికారులు, ఏఏఐ సాంకేతిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి



**⏭|జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**టీ మీడియా,సెప్టెంబర్7, ఖమ్మం:**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.మధిర మండలం నిధానపురం గ్రామానికి చెందిన ఏ. నాగిరెడ్డి తమ పిల్లలకు షుగర్, కిడ్నీ వ్యాధి సమస్యలు ఉన్నాయని, దీనికి అవసరమైన మందులు సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం, కూసుమంచి మండలానికి చెందిన రైతులు తమకు ఆన్ లైన్ విధానం రద్దు చేసి ఎరువులు సరఫరా చేయాలని, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం ద్వారా చెరువులు నింపాలని, మార్క్ ఫెడ్ ద్వారా పెసర పంట కొనుగోలు నిమిత్తం కోనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలల కిందటే ప్రేమ వివాహం..

**⏭| భర్త చేతిలో**

**భార్య దారుణ హత్య..!**

**టి మీడియా, సెప్టెంబర్ 7, ఢిల్లీ బ్యూరో :**
ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను భర్తే దారుణంగా కొట్టిచంపాడు. పెళ్లయిన రెండు నెలలకే ఈ దారుణానికి పాల్పడ్డాడు. అనంతరం తానే పోలీసులకు ఫోన్ చేసి.. 'నా భార్యను చంపేశాను' అని చెప్పడం సంచలనం సృష్టిస్తోంది. ఉత్తరప్రదేశ్ , కాన్పూర్ దేహత్ జిల్లాలోని అక్బర్‌పూర్ ప్రాంతంలో ఆదివారం ఉదయం ఈ ఘటన జరిగింది. ఆర్టీవో కార్యాలయం సమీపంలో గజేంద్ర సంఖ్వార్ (30), సప్నా ఉర్ఫ్ ఆస్మా (29) దంపతులు ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు.
వృత్తిరీత్యా తాపీమేస్త్రి అయిన గజేంద్ర.. రెండు నెలల క్రితమే సప్నాను ప్రేమించి కోర్టు మ్యారేజ్ చేసుకున్నాడు. ఇది మతాంతర వివాహం అని తెలుస్తోంది. గజేంద్రకు ఇదివరకే వివాహం కాగా మొదటి భార్య ద్వారా ఒక కుమారుడు ఉన్నట్లు సమాచారం. ఆదివారం ఉదయం 10:30 గంటల సమయంలో సప్నా ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతుండగా భార్యాభర్తల మధ్య వాగ్వివాదం మొదలైంది. అది తీవ్రస్థాయికి చేరడంతో ఆగ్రహానికి గురైన గజేంద్ర, ఇంట్లో ఉన్న ఇనుప రాడ్‌తో ఆమె తలపై బలంగా కొట్టాడు. తీవ్ర గాయాలతో ఆమె రక్తపు మడుగులో కుప్పకూలింది.



అనంతరం గజేంద్ర స్వయంగా పోలీసులకు ఫోన్ చేసి తన భార్యను హత్య చేసినట్లు తెలిపాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, సప్నాను అక్బర్‌పూర్ మెడికల్ కాలేజీకి తరలించగా.. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం పంపారు. నిందితుడు గజేంద్రను అరెస్టు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఫోన్ కాల్ విషయమై గొడవ జరిగిందా..? లేక మరేదైనా బలమైన కారణం ఉందా..? అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# ఒక్క రీల్‌కు రూ.50,000..



**⏭|ఇన్‌ఫ్లుయెన్సర్లను**

**నియమించుకుంటున్న పార్టీలు**

**టి మీడియా, సెప్టెంబర్ 7, ఢిల్లీ బ్యూరో :**
రాజకీయ పార్టీలకు సంస్థ, క్యాడరే ప్రధాన బలం. ఇప్పుడు వారితోపాటు కంటెంట్ క్రియేటర్లు, మైక్రో ఇన్‌ఫ్లుయెన్సర్లతో కూడిన డిజిటల్ ఆర్మీ ఉద్భవిస్తున్నది. వారివద్ద ఎటువంటి పార్టీ పదవి లేదా జెండా లేదు. కానీ వారికి వేలాది, లక్షలాది స్క్రీన్‌లను చేరుకోగల సామర్థ్యం ఉన్నది. ఒక రీల్, మీమ్ లేదా షార్ట్ వీడియో కొన్ని గంటల్లోనే లక్షలాది మంది యువతకు చేరువవుతున్నది. ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్‌లో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల ముందు, పార్టీలు 10,000 నుంచి 50,000 మంది ఫాలోవర్లు ఉన్న స్థానిక ఇన్‌ఫ్లూయెన్సర్ల నెట్‌వర్క్‌లను రూపొందించడానికి పనిచేస్తున్నాయి. డిజిటల్ క్యాంపెయిన్‌లతో ముడిపడి ఉన్న వ్యక్తుల ప్రకారం చిన్న, మధ్యతరహా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఏ ఒక్క రాజకీయ పార్టీతోనూ శాశ్వతంగా సంబంధం కలిగి ఉండరు. వేర్వేరు సమయాల్లో వారు బీజేపీ, కాంగ్రెస్, ఆప్ లేదా ఇతర పార్టీల కోసం పనిచేయవచ్చు. రాజకీయ రీల్ కోసం క్రియేటర్లకు రూ. 15,000 నుంచి రూ. 50,000 వరకు, పోస్ట్ కోసం రూ. 15,000 నుంచి రూ. 20,000 వరకు చెల్లిస్తున్నారనే వాదనలు ఉన్నాయి. సోషల్ మీడియా కంపెనీ నడుపుతున్న శ్యామ్ తివారీ ప్రకారం.. 5 లక్షల వరకు సబ్‌స్క్రైబర్లు ఉన్న క్రియేటర్లు రూ. 50,000 నుంచి రూ. 1 లక్ష వరకు వసూలు చేస్తారు. 50 లక్షల కంటే ఎక్కువ సబ్‌స్క్రైబర్లు ఉన్న ప్రధాన క్రియేటర్ విషయానికి వస్తే ఒకే ఒక కంటెంట్ ధర రూ. 30 లక్షల వరకు పెరుగవచ్చు.

# యస్.బి.ఐ.టి. లో టెస్ట్ ఇంజినీర్ శిక్షణా తరగతులు

**టీ మీడియా,సెప్టెంబర్7,ఖమ్మం బ్యూరో:**
ప్రముఖ సాఫ్ట్ వేర్ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ వారి కాగ్నిజెంట్ ఫౌండేషన్, ఐ.సి.టి అకాడమీ సంయుక్తంగా నిర్వహించే 18 రోజుల టెస్ట్ ఇంజినీర్ శిక్షణా తరగతులు సోమవారం ఘనంగా ప్రారంభమైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్) లో భాగంగా తమ కళాశాలలో ఎంపికచేసిన విద్యార్థినులకు టెస్ట్ ఇంజినీర్ శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ తరగతులు సోమవారం నుండి 18 రోజుల పాటు జరుగుతాయి అని ఒక ప్రకటనలో తెలియజేశారు.టెస్ట్ ఇంజినీర్ శిక్షణ లో విద్యార్థినిలకు ఆటోమేటెడ్ టెస్టింగ్, మాన్యువల్ టెస్టింగ్, సెలీనియం వంటి ఆధునిక అంశాలపై పూర్తి అవగాహన కల్పిస్తారని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా॥ జి . ధాత్రి తెలిపారు. టెక్ ఫర్ ఆల్ ఫేజ్ త్రీ లో భాగంగా తమ కళాశాలని ఎంపిక చేసి తమ విద్యార్థినులకు ఉచితంగా శిక్షణను అందిస్తున్న ఐ.సి టి అకాడమీ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు




తెలియజేశారు. కళాశాల లో ఎంపిక చేసిన 65 మంది విద్యార్థినులు ఈ శిక్షణలో పాల్గొంటారని, శిక్షణ అనంతరం కాగ్నిజెంట్ ఫౌండేషన్ నుండి సర్టిఫికెట్ అందుకుంటారని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు.తమ కళాశాలలో అకడమిక్స్ తో పాటు ఉద్యోగాలకు సిద్ధం చేసే శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని, తద్వారా గ్రాడ్యుయేషన్ అనంతరం ఉద్యోగానికి అన్ని విధాల తమ విద్యార్థినులకు అవకాశాలను అందించుకునేలా తయారు చేశామని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రాజ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ. సి. టి. డి. జీ. ఏం. ఎన్.అమర్నాథ్, ఫీల్డ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బూర దినేష్ తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డా॥ యన్. సవిత, డా॥ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ చేయి చేసుకున్నట్లు కనిపించింది

**⏭|మంత్రి శ్రీధర్ బాబు**

**టి మీడియా, సెప్టెంబర్ 7,హైదరాబాద్ బ్యూరో :**
బీఆర్ఎస్ సభ్యులు, పోలీసుల మధ్య వాగ్వాదంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ పోలీసులపై ఎన్నడు ఇలాంటి ఘటనలు జరగలేదనన్న మంత్రి శ్రీధర్ బాబు, పోలీస్ సిబ్బందిని గొంతు పిసుకుతున్నట్లు కనిపించిందని తెలిపారు. సీనియర్ శాసనసభ్యుడిగా ఉన్న వ్యక్తి పోలీసులపై దాడి చేశారని, ఓ శాసనసభ్యుడు యూనిఫామ్‌లో ఉన్న పోలీస్ కాలర్ పట్టుకున్నారని ఆరోపించారు. పోలీసులపై దాడి చేయడాన్ని మీడియా ఛానళ్లలో స్పష్టంగా కనిపించిందని, పోలీసులపై కేటీఆర్ చేయి చేసుకున్నట్లు కనబడుతోందని వెల్లడించారు. పోలీసులపై దాడి చేస్తే అధికారంలోకి వస్తామని తామెప్పుడూ అనుకోలేదని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు హుందాగా ప్రవర్తించాలని హితవు పలికారు.
ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుంది :
బీఆర్ఎస్ సభ్యుల తీరు చాలా దారుణంగా ఉందన్న మంత్రి బ్యాడ్జీలు తీసుకురాకూడదని గత బీఆర్ఎస్ ప్రభుత్వమే రూల్స్ రూపొందించిందని, టీషర్టుపై నినాదాలు ఉంటే అనుమతించకూడదని నిబంధన ఉందని గుర్తు చేశారు. సభా గౌరవాన్ని తగ్గించేలా బీఆర్ఎస్ సభ్యులు టీషర్టులపై నినాదాలు ఉన్నాయని మండిపడ్డారు. రూల్స్‌కు అనుగుణంగానే స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని స్పష్టం చేశారు. రాహుల్‌కు ఒక న్యాయం, మాకో న్యాయమా అంటూ కేటీఆర్ అంటున్నారని, రాహుల్ టీషర్టుపై ఏదీ రాసుకొని లోక్‌సభకు వెళ్లలేదని తెలిపారు. గతంలో ప్లకార్డులు అనుమతించరని చెబితే తాము తీసుకెళ్లలేదని గుర్తు చేశారు.



మహిళా సభ్యులకు ఇబ్బంది జరిగిందని తెలియగానే సీఎం సమీక్ష చేశారని, ఏవైనా లోటుపాట్లు జరిగితే ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని స్పష్టం చేశారు.
బీఆర్ఎస్ ఎందుకు ఖండించదు
స్పీకర్‌పై అంత ఘోరమైన భాష ఉపయోగించడం సరికాదని హితవు పలికారు. తాతా మధు సభ్య సమాజం అసహ్యించుకునే భాష మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందించాల్సిన బాధ్యత కేసీఆర్‌పై ఉందని, కేసీఆర్ స్పందించకుంటే ఆయనే ప్రేరేపించారన్న అనుమానాలు వస్తాయని తెలిపారు. తాతా మధు వ్యాఖ్యలకు బీఆర్ఎస్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తాతా మధు వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎందుకు ఖండించదని ప్రశ్నించారు.
క్షమాపణ చెప్పాకే మిగతా కార్యకలాపాలు
స్పీకర్ తల్లిని దూషించేలా వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం మంత్రి మండిపడ్డారు. దళిత వ్యతిరేక పార్టీగా బీఆర్ఎస్ నిరూపించుకుంటుందని, తాతా మధు వ్యాఖ్యలు విని స్పీకర్ కన్నీరు పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇష్టారాజ్యంగా మాట్లాడుతూ పోలీసులను బెదిరిస్తున్నారని, శాసనసభను దుశ్శాసన సభ అని కేటీఆర్ అవమానించారని, మహిళల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదని తెలిపారు. మహిళా మంత్రి లేకుండా ఐదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నడిపిందని విమర్శించారు. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం పెడతామని కేటీఆర్ బెదిరిస్తున్నారని, వారి బెదిరింపులకు కాంగ్రెస్ భయపడే ప్రసక్తి లేదని స్పషం చేశారు. వారు స్పీకర్‌కు క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. వారు స్పీకర్‌కు క్షమాపణ చెప్పాకే మిగతా కార్యకలాపాలు ఉంటాయని, తప్పు జరిగిందని ఒప్పుకునే మనస్సు ఉండాలని వెల్లడించారు.

# టీచర్స్ డే రోజున స్కూలులో ఆల్కహాల్ కలకలం

**⏭|యమ్ ఈ ఓ ఆధ్వర్యంలో**

**జరిగిన విచారణ**

**టి మీడియా, సెప్టెంబర్ 7, ఖమ్మం :**
ఖానాపురం బాలాజీ నగర్ యు పి హెచ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో టీచర్స్ డే సందర్భంగా స్కూలులో పదో తరగతి విద్యార్థులు ఆడపిల్లల వాటర్ బాటిల్స్ లో ఆల్కహాల్ కలిపారని స్కూల్ టీచర్ దగ్గరకు వెళ్లి ఆ బాటిల్ను చూపించడం జరిగినది అట్టి విషయాన్ని పాఠశాల హెచ్ఎం దృష్టికి తీసుకొని వెళ్లగా ఎటువంటి స్పందన లేకపోవడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయగా వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున స్కూలు ఆవరణంలోకి వచ్చి ఆందోళన చేయక హెచ్ఎం గుట్టుచప్పుడు కాకుండా స్థానిక నాయకులను పిలిపించుకొని తల్లిదండ్రులకు సర్ది చెప్పి సోమవారం రోజున ఇట్టి ఆల్కహాల్ విషయాన్ని మాట్లాడటం అని చెప్పి పంపించినారు ఇట్టి విషయంపై ఈరోజు ఉదయం విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున స్కూలు ఆవరణలో ఆందోళన చేపట్టగా మీడియా ద్వారా అటు విషయాన్ని తెలుసుకున్న ఎంఈఓ స్కూలుకు విచ్చేసి విచారణ చేపట్టి బాధ్యులకు సంబంధించినటువంటి వారిపై చర్యలు తీసుకుంటానని పోలీసువారి సమక్షంలో హామీ ఇవ్వడం జరిగినది గత నెలలో కూడా బాత్రూం సంఘటనపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల




బాలాజీ నగర్ పాఠశాలపై కూడా మీడియాలో పలు కథనాలు రావడం జరిగినది వార్తలపై కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అధికారులు విద్యావ్యవస్థపై చూపిస్తున్నటువంటి నిర్లక్ష్యానికి నిదర్శనంగా ప్రజలు పెద్ద ఎత్తున ఈరోజు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది ఇప్పటికైనా కలెక్టర్ గారు ఇట్టి విషయాన్ని స్పందించి విద్యావ్యవస్థను ప్రతిష్టపరచవలసిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు విద్యార్థులపై పట్టు లేనటువంటి హెచ్ఎం ను తక్షణమే విధుల నుంచి తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు స్కూలు వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించడం గమనార్హం.

# ఏపీ రెయిన్ అలర్ట్

**⏭|బాపట్ల జిల్లా వ్యాప్తంగా**

**మొదలైన వర్షం**

**టి మీడియా, సెప్టెంబర్ 7, అమరావతి బ్యూరో :**
రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ మేరకు గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మరో మూడు గంటల్లో పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. గురజాల, మాచర్ల, దర్శి, కందుకూరు, ఒంగోలు, బాపట్ల, గుంటూరు, పిడుగురాళ్ల, నరసరావుపేట, చిలకలూరిపేట వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. గంటకు 50 కిలోమీటర్ల నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని చెప్పింది. ప్రజలు, రైతులు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని చెట్లు, కరెంట్ స్తంభాల కింద నిలబడవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. ఈ క్రమంలోనే బాపట్ల జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో జాతీయ రహదారి వెంట వీ కన్వెన్షన్ సమీపంలోని సూచిక బోర్డు నెలకొరిగి కొంతదూరం వెళ్లిపోవడంతో పాటు స్తంభం విరిగిపడింది.

# అమ్రాబాద్‌లో దారుణ హత్య



**⏭|ఇద్దరు కుమారులే చంపేశారా**

**టి మీడియాసెప్టెంబర్ 7 నాగర్‌కర్నూల్:**
జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రంలో దారుణ హత్య వెలుగులోకి రావడంతో కలకలం రేగింది. మండల కేంద్రానికి చెందిన బురానుద్దీన్ అనే వ్యక్తి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందాడు. కుటుంబ సభ్యులే అతడిని హత్య చేసి, మృతదేహాన్ని సంచిలో పెట్టి ఇంట్లోని ఓ గదిలో దాచినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం.. బురానుద్దీన్ భార్య, ఇద్దరు కుమారులతో కలిసి కొంతకాలంగా ఇంట్లోనే ఉంటున్నాడు. అయితే గత మూడు రోజులుగా ఇంటికి తాళం వేసి ఉండటంతో పాటు కుటుంబ సభ్యుల ఫోన్లు కూడా అందుబాటులో లేకపోవడంతో స్థానికులకు అనుమానం వచ్చింది. ఇదే సమయంలో ఇంటి నుంచి దుర్వాసన రావడంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సోమవారం ఉదయం సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సీఐ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్‌లను రంగంలోకి దించి ఆధారాలను సేకరించారు. అనంతరం ఇంట్లోని ఓ గదిలో కవర్ సంచిలో ఉన్న బురానుద్దీన్ మృతదేహాన్ని గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ హత్యకు కుటుంబ కలహాలే కారణమా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి భార్య, ఇద్దరు కుమారులు పరారీలో ఉన్నట్లు సమాచారం. వారి ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

# వట్టిపోతున్న బోర్లు – వాడిపోతున్న పైర్లు



**⏭| దుర్భరమవుతున్న అన్నదాతల పరిస్థితి**

**టి మీడియా, సెప్టెంబర్ 7,హైదరాబాద్ బ్యూరో :**
ఈ ఏడాది వర్షాకాలం నాలుగో నెలలోకి ప్రవేశించినా ఎల్?నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా కరవు తాండవిస్తోంది. ఓవైపు వర్షాధార పంటల సాగును చాలా వరకు తగ్గించినప్పటికీ మరోవైపు బోర్లు, బావులపై ఆధారపడి సాగు చేసిన వరి సైతం చేతికందేలా లేదు. భూగర్భజలాలు దారుణంగా పడిపోయి, బోర్లు వట్టిపోతున్నాయి. ఎండిపోతున్న పంటలను చూడలేక అన్నదాతలు బావుల్లో పూడిక తీయిస్తూ కొత్త బోర్లు వేయిస్తున్నా చుక్క నీరు పడటం లేదు. ఈ వర్షాభావ పరిస్థితులు మరో వారం, పదిరోజుల పాటు కొనసాగితే పంటలపై ఆశలు వదిలేసుకోవాల్సిందేనని రైతులు ఆందోళన చెందుతున్నారు.వరిని కాపాడుకునేందుకు అగచాట్లురాష్ట్రంలో సాధారణంగా 1.32 కోట్ల ఎకరాల విస్తీర్ణంలో సాగు నమోదయ్యేది. కానీ ఈ ఏడాది 1.21 కోట్ల ఎకరాలు అంటే సుమారు 92 శాతం మేరకే సాగు చేసినట్లు వ్యవసాయశాఖ గణాంకాలు నివేదిస్తున్నాయి. ప్రధానంగా 66 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు నమోదవుతుండగా ఈసారి 52.81 లక్షల ఎకరాల్లో(80 శాతం) మాత్రమే నాట్లు పడ్డాయి. ఇక పత్తి అంచనా సాగు 47 లక్షల ఎకరాలకు గాను 48 లక్షల ఎకరాల్లో సాగు నమోదైంది. 6.49 లక్షల ఎకరాల విస్తీర్ణంలో అపరాలు సాగవుతుండగా 7.86 లక్షల ఎకరాలకు చేరింది. అధికంగా నీటి ఆధారమైన వరి సాగు 20 శాతం వరకు తగ్గింది. కానీ చాలా ప్రాంతాల్లో నాట్లు వేసిన రైతులు మాత్రం పంటను కాపాడుకోడానికి ఎన్నో పాట్లు పడుతున్నారు.
రాష్ట్రంలో ఈ సీజన్?కు సంబంధించి ఇప్పటిదాకా 49 రోజులే వర్షం కురిసింది. 598.9 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి గాను 478.2 మి.మీ మాత్రమే కురిసింది. మొత్తంగా 20 శాతం లోటు వర్షపాతం ఏర్పడగా 15 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. తక్కిన 18 జిల్లాల్లో లోటు వర్షపాతమే కొనసాగుతోంది. జనగామ, వరంగల్, హనుమకొండ, భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల, సూర్యాపేట, ఖమ్మం, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో దాదాపు 40 శాతం లోటులో కొనసాగుతుండటం గమనార్హం.
ఉమ్మడి వరంగల్ జిల్లా సాగు విస్తీర్ణం 9.21 లక్షల ఎకరాల నుంచి 6.40 లక్షలకు పడిపోయింది. అంటే 30.52 శాతం సాగు తగ్గినా వరి నాట్లు వేసిన వరంగల్, మహబూబాబాద్, జయశంకర్? భూపాలపల్లి, జనగామ జిల్లాల్లో నీటి ఎద్దడి కొనసాగుతోంది.ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాధారణంగా సాగు చేసే 12.74 లక్షల ఎకరాలతో పోలిస్తే 30 శాతం తక్కువగా ప్రస్తుతం 8.93 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. ముఖ్యంగా సూర్యాపేట జిల్లాలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది.
ఉమ్మడి మెదక్?లో సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో వరి సాగు విస్తీర్ణం తగ్గినా మెదక్ జిల్లాలో మాత్రం 20 వేల ఎకరాలు పెరిగింది. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్, కోహెడ, చేర్యాల, మద్దూర్, బెజ్జంకి, కొమరవెల్లి, దూల్?మిట్ట మండలాల రైతులు తీవ్రమైన సాగునీటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తూ పంటలకు తడి అందిస్తున్నారు. రాబోయే రెండు వారాల్లో వర్షం పడకపోతే పంటలను పూర్తిగా వదిలివేయాల్సి వస్తుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
అడుగంటిన భూగర్భ జలాలు
గతేడాదితో పోలిస్తే రాష్ట్రంలో భూగర్భ జలమట్టం దాదాపు 2 మీటర్లకు పైగా పడిపోయింది. గత సంవత్సరం ఆగస్టు చివరి నాటికి 5.78 మీటర్ల లోతులో ఉన్న నీటిమట్టం ఇప్పుడు 7.87 మీటర్లకు పడిపోవడం గమనార్హం. జిల్లాల వారీగా చూస్తే సూర్యాపేట, వికారాబాద్ జిల్లాల్లో గతంతో పోలిస్తే అదనంగా 5 మీటర్ల మేర నీటిమట్టం తగ్గింది. నారాయణపేట, మహబూబ్‌నగర్, మేడ్చల్ జిల్లాల్లో 4 మీటర్లు, అలాగే వరంగల్, సంగారెడ్డి, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో 3 మీటర్లకు లోతులోకి నీటిమట్టాలు పడిపోయాయి.

# పి హెచ్ సి కి నూతన డాక్టర్ బాధ్యతలు



**టీ మీడియా, సెప్టెంబర్ 07 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా డాక్టర్ నదియా సదత్ ఎం బి బి ఎస్ పదవి బాధ్యతలు స్వీకరించారు ఆసుపత్రి సిబ్బంది నూతన డాక్టరుకు చిరు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు డాక్టరు మాట్లాడుతూ మండలములోనీ ప్రజల అందరికీ వైద్య సేవలు అందించాలని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని వైద్య సిబ్బందికి సూచించారు గ్రామ పరిధిలో డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు . కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే డాక్టర్ సునీల్ కుమార్ ఆరోగ్య విస్తరణ అధికారి దామోదర్ హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ తిరుపతయ్య హెల్త్ సూపర్వైజర్ స్టాఫ్ లీలమ్మ స్వరూపరాణి పార్వతి ఓపి స్టాఫ్ పాల్గొన్నారు.

# విద్యుత్ కోసం సబ్ స్టేషన్ ఎదుట ధర్నా

**టీ మీడియా, సెప్టెంబర్ 7 ,పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామంలో రైతులు నిరంతర వ్యవసాయ విద్యుత్ కోసం విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు త్రీ ఫేస్ కరెంటు కేవలం 10 గంటలే మధ్యలో అంతరాయలతో ఇస్తున్నారని పలు గ్రామాల రైతు సంఘం నాయకులు ఆరోపించారు విద్యుత్ అధికారులకు డిఈ ఎఈ లకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు సర్పంచ్ పుట్టి నాగేష్ బాబు రెడ్డి బలరాముడు చెన్నయ్య రైతులు పాల్గొన్నారు.




# బాలికను నమ్మించింది




**⏭|వ్యభిచారంలోకి దించిన ఘటన**

**టి మీడియా, సెప్టెంబర్ 7, గుంటూరు ;**
గుంటూరు నగరంలోని పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికను మాయమాటలతో వలలోకి దించి వ్యభిచారంలోకి దించిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాలికను వేధిస్తున్న మహిళతో పాటు మరో మహిళ, ముగ్గురు యువకుల ప్రమేయం ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.నగరంలోని ఓ ప్రభుత్వ కాలేజీలో ఇంటర్ చదువుతున్న బాలిక తల్లిదండ్రులు కొంతకాలంగా విడివిడిగా ఉంటున్నారు. తండ్రి గుంటూరులో ఉండగా.. తల్లి ప్రకాశం జిల్లాలో ఉంటున్నారు. దీంతో బాలిక బాలాజీనగర్‌లో నివసించే తన బాబాయి ఇంటికి తరచూ వచ్చి వెళ్తుండేది. ఈ క్రమంలో బాలికకు పావని అనే మహిళ పరిచయమైంది. బాలికకు అవసరమైన డబ్బులు ఇస్తానని, మంచి జీవితం చూపిస్తానని నమ్మించింది. ఆమె మాటలను నమ్మిన బాలిక క్రమంగా పావని చెప్పినట్లు వినడం ప్రారంభించింది. ఆ తర్వాత బాలికను వ్యభిచారంలోకి దించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గుంటూరు నగరంతో పాటు ఇతర ప్రాంతాలకు కూడా బాలికను తీసుకెళ్లి లైంగిక దోపిడీకి గురిచేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.మాట వినలేదని వేధింపులుకొంతకాలంగా బాలిక పావని చెప్పినట్లు వినకపోవడంతో ఆమె వేధింపులకు గురిచేసినట్లు తెలుస్తోంది. వేధింపులు తాళలేక బాలిక ఈ విషయాన్ని తన తండ్రికి చెప్పింది. దీంతో ఆందోళనకు గురైన తండ్రి వెంటనే బాలికను తీసుకుని పాత గుంటూరు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి పావనిని అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో భాగంగా మరిన్ని వివరాలు సేకరించగా.. బాలికను వ్యభిచారంలోకి దించేందుకు మరో మహిళతో పాటు ముగ్గురు యువకులు కూడా సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. వారిని కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.ముఠా కార్యకలాపాలపై ఆరాఈ వ్యవహారం వెనుక పెద్ద ముఠా ఉందా? ఎంతకాలంగా ఈ తరహా కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు? మరెంత మంది బాలికలు లేదా మహిళలు బాధితులుగా ఉన్నారు? మహిళల అక్రమ రవాణాకు కూడా ఈ ముఠాకు సంబంధాలున్నాయా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.బాలికను రక్షించి హోంకు తరలించిన పోలీసులు.. ఆమె నుంచి స్టేట్‌మెంట్ తీసుకునే ప్రక్రియ కొనసాగిస్తున్నారు. బాలిక వాంగ్మూలం, దర్యాప్తులో వెలుగుచూసే ఆధారాల ఆధారంగా నిందితులపై తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు.

# తాతే మధు దిష్టి బొమ్మ దగ్ధం




**⏭|వ్యాఖ్యల పై మండిపడ్డ కాంగ్రెస్ శ్రేణులు**

**టి మీడియా ఖమ్మం రూరల్ :**
తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు భగ్గుమన్నారు.సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్డులో తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేసి, ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఖమ్మం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో తాతా మధుపై ఫిర్యాదు చేశారు.స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నారని, ఆ పదవిని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. రాజకీయ విమర్శలకు హద్దులు ఉంటాయని.. రాజ్యాంగ పదవుల గౌరవాన్ని దిగజార్చే వ్యాఖ్యలను ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు.“ఖబడ్దార్ తాతా మధూ.. స్పీకర్‌పై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు” అంటూ హెచ్చరించారు. తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని స్పీకర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళిత ప్రజాప్రతినిధిని, రాజ్యాంగ పదవిని అవమానించే విధంగా వ్యవహరిస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షులు బాణోతు కిషోర్‌నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పి.అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులను చంపేస్తా అని బెదిరించిన వార్డెన్

**టీ.మీడియా,సెప్టెంబర్7,చింతూరు:**
పోలవరం జిల్లా చింతూరు మండలంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం వార్డెన్ విద్యార్థులను చితకబాది చంపేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడు. వసతి గృహంలో ఓ విద్యార్థి కి సంబంధించి 250 పోవడం జరిగింది. ఈ దొంగతనాన్ని జీవనబాబు,శ్రీ చరణ్ లు దొంగిలించామని ఒప్పుకోవాలంటూ వార్డెన్ తాతాజీ చిన్నారులను హింసించాడు. దీంతో భయందోళనకు గురైన చిన్నారులు వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. సోమవారం తల్లిదండ్రులు వసతి గృహానికి చేరుకొని చిన్నారులతో మాట్లాడారు. దొంగతనం చేయకపోయినా చేశామంటూ ఒప్పుకోలంటూ తమను చితకబాదుతున్నారని, చంపేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల పై వార్డెన్ చర్యలు హేయమని తల్లిదండ్రులు ఆగ్రహించారు.విద్యార్థుల పై వార్డెన్ ఈ విధంగా హింసించడం బాధాకరమని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

